జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఆదిలాబాద్
మంచిర్యాల - నిర్మల్ - కుమ్రంభీం - ఆసిఫాబాద్
బుధవారం | 8 | జనవరి | 2025 ◆ పేజీలు : 8

## 3వ రోజు పండుగ వాతావరణంలో కొనసాగిన నిర్మల్ ఉత్సవాలు



2లో...





# ఆశ్రమ పాఠశాలలో అన్ని సౌకర్యాలు ఉండాలి

**ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్, ఎంపి జి నగేష్**

**కోటి 50 లక్షలతో అదనపు గదులకు పనులకు భూమి పూజ**

ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 7, (ప్రజాజ్యోతి)

ఆశ్రమ పాఠశాలల్లో విద్యా వ్య వస్థ బాగుండాలని, ఆదివాసి ప్రాంతంలోని ఆదివాసి పిల్లలు చదువుతున్న అన్ని పాఠశాల ల్లో అన్ని సౌకర్యాలు కల్పించా లని ఉద్దేశంతోనే కేంద్ర ప్రభు త్వం కృషి చేస్తుందని ఆదిలా బాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. మంగళవారం బెల మండలంలోని దేవజీగూడ, సదల్పోర్, సయీద్పూర్, గ్రా మాలలో ఆశ్రమ పాఠశాలలో కోటి యాభై లక్షలతో అదనపు గదుల నిర్మాణానికి, అభివృద్ధి పనులకు ఎంపీ జి. నగేష్‌తో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ఆశ్రమ పాఠశాలలో అన్ని సౌకర్యాలు ఉండాలని ఉద్దేశంతోనే కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం నిధు లు మంజూరు చేసిందన్నారు. ఢిల్లీలో ఉన్న నరేంద్ర మోడీ ఆలోచిస్తున్నారని, ఈ గ్రామానికి ఏం కావాలి, ఈ పాఠశాలల కు మరిన్ని సౌకర్యాలు కల్పిం చాలని పర్యవేక్షిస్తున్నారని అ న్నారు. రోడ్లు వేసుకున్నంత మాత్రాన, రంగులు వేసుకు న్నంత మాత్రాన అభివృద్ధి కా దన్నారు. సమాజంలో ఉన్నటు వంటి అన్ని కుటుంబాలు బా గుపడాలంటే ఆ కుటుంబంలో

మిగతా 2 లో...

## ఆదిలాబాద్ ఇన్నొవేషన్ ట్యాంక్ తో సృజనాత్మకతను అన్వేషించండి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



ఆదిలాబాద్ బ్యూరో జనవరి 7, (ప్రజాజ్యోతి)

సమాజంలో వాస్తవ జీవితం సమస్యలను పరిష్కరించ డా నికి మీరు ఆసక్తిగా ఉన్నారా? అయితే ఆదిలాబాద్ ఇన్నొవే షన్ ట్యాంక్, ఆరోగ్య పాఠశాల ప్రోగ్రామ్ లో భాగంగా, ఆదిలా బాద్ జిల్లాలోని వాస్తవ సమ స్యలకు సృజనాత్మక పరిష్కా రాలను సమర్పించడానికి వ్య క్తులు, బృందాలను ఆహ్వా నిస్తోందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా మంగళవారం తెలిపారు. ఆరోగ్యం, విద్య, శానిటేషన్, పర్యావరణం లేదా ఏదైనా గ్రా మీణ సమస్యకు సంబంధించి కావచ్చు. మీరు మీ స్వంత సృ జనాత్మక ఆలోచనలను రూ పొందించి మీ గ్రామం లేదా స మాజంలో సానుకూల

మిగతా 2 లో...

## కళ్యాణ మండపం, రోడ్ పనులకు శంకుస్థాపన చేసిన ఆసిఫాబాద్ శాసన సభ్యురాలు కోవ లక్ష్మి

నార్నూర్, జనవరి 7 (ప్రజాజ్యోతి)

మండలంలోని నాగల్ కొండ గ్రామంలో కళ్యాణ మండపం మరియు రోడ్ పనులకు శంకుస్థాపన చేసిన ఆసిఫాబాద్ శాసన సభ్యురాలు కోవ లక్ష్మి ఈ సందర్భంగా మాట్లాడుతూ మారుమూల గ్రామంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేయాలని ప్రభుత్వానికి సూచించారు గత ప్రభు త్వంలో అన్ని గ్రామాల్లో అభివృద్ధి కార్యక్ర మాలు చెప్పటిన ఘనత కేసీఆర్ ది అని గుర్తు చేశారు. గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్ కాంగ్రెస్ పార్టీ అసిఫాబాద్ నియోజవర్గం ఇంచార్జ్ శ్యాం నాయక్ మాజీ ఎంపీపీ మోతు ఫోక్స్ చైర్మన్ సురేష్ మాజీ ఎంపిటిసి కళావతి ఉత్తం వసంతరావు తదితరులు పాల్గొన్నారు.



## నిబంధనలకు విరుద్ధంగా చైనా మాంజా విక్రయించిన, వినియోగించిన చట్టపరమైన చర్యలు...

**ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు: పోలీస్ కమీషనర్ ఐపిఎస్ శ్రీ ఎం. శ్రీనివాస్**

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జనవరి 7 (ప్రజాజ్యోతి)

రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో చైనా మాంజ పై నిషేధం. ఎవరైనా చైనా మంజా అమ్మిన, దాని వలన ఎవరికైనా ప్రమాదం జరిగిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని పోలీస్ కమీషనర్ శ్రీ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి హెచ్చరిం చారు. సంక్రాంతి సంద ర్భంగా చైనా మాంజ ఎక్కువగా విక్ర యించే దుకాణాల పై అధికారులు తనిఖీలు నిర్వహించడం జరు గుతుందని రామగుండం పోలీస్ కమిషనర్ ఒక ప్రకటనలో తెలి పారు. నైలాన్, సింథటిక్ దారాలతో తయారు చేసే ఈ చైనా మాంజాలతో పర్యవరణానికి విపత్తుగా కావడంతో జాతీయ హరిత ట్రిబ్యూనల్ ఆదేశాలను మేరకు రామగుండము పోలీస్ కమీషనరేట్ లో చైనా మాంజ వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, చైనా మాంజా విక్రయాలు, వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగింది. చైనా మాంజను

మిగతా 2 లో...



## 3వ రోజు పండుగ వాతావరణంలో కొనసాగిన నిర్మల్ ఉత్సవాలు

**నిర్మల్ ఉత్సవాలను మరొక రోజు పొడిగిస్తున్నట్లు ప్రకటించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**








*నిర్మల్ అర్బన్, జనవరి 07 (ప్రజా జ్యోతి )*

నిర్మల్ ఉత్సవాలు 3వ రోజు పండగ వాతావరణంలో ఎంతో ఉత్సాహంగా కొనసాగాయి. ఆదివారం సాయంత్రం ఉత్సవాలకు వేలాదిగా ప్రజలు పాల్గొని స్టాళ్లను, సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. ఉత్సవాలలో పాల్గొన్న మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి కి జిల్లా కలెక్టర్ స్వాగతం పలికారు. జిల్లాలో నిర్మల్ ఉత్సవాల పేరిట కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని మాజీ మంత్రి కొనియాడారు. ప్రతి ఏటా ఈ కార్యక్రమాన్ని కొనసాగించాలని ఆకాంక్షించారు. విజయవంతంగా ఉత్సవాలను నిర్వహించినందుకు కలెక్టర్ కు అధికారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. నిర్మల్ జిల్లాకు ఎంతో గొప్ప చరిత్ర ఉందని ఇటువంటి కార్యక్రమాల ద్వారా ప్రజలకు చరిత్రను తెలియచెప్పిన వారమవుతామని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అధికారులు, ప్రజాప్రతినిధుల, జిల్లా ప్రజల సమన్వయ కృషితోనే నిర్మల్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందని తెలిపారు. ప్రజల ఉత్సాహం కోరిక మేరకు ఈ ఉత్సవాలను మరొక రోజు పొడిగిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. నిర్మల్ జిల్లా చరిత్రను, సాంస్కృతిక వారసత్వాన్ని నేటి తరానికి తెలియజెప్పడానికి నిర్మల్ ఉత్సవాలను నిర్వహించుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లు, ఆర్డీఓ రత్నకళ్యాణి, ఇతర అధికారులు, కళాకారులు, విద్యార్థులు, ప్రజలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలలో అన్ని సౌకర్యాలు ఉండాలి

(మొదటి పేజీ తరువాయి... )

ఉన్నటువంటి పిల్లలకు సరైన రీతిలో చదువు అందిస్తేనే సమాజం బాగుపడదన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత అనేక సమస్యలు పరిష్కారం అవుతాయి అని అనుకున్నామని, కేంద్రం లక్షల కోట్లు బడ్జెట్ ఇచ్చినా గతంలో ఉన్న ప్రభుత్వం కానీ, ప్రస్తుతం అధి కారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం గానీ కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను సరైన రీతిలో సద్వినియోగం చేసుకోవడం లో విఫలమవుతున్నాయని అన్నారు. దేశాన్ని పరిపాలిస్తున్న నరేంద్ర మోడీకి బేల మండలంలోని సదల్పూర్ గ్రామానికి సంబంధించిన సమస్యలు అర్థమవుతున్నాయన్నారు. కానీ రాష్ట్రం పరిపాలిస్తున్న ప్రభుత్వానికి ఇక్కడున్నటువంటి సమస్యలు ఎందుకు కనబడటం లేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు దత్త, గణేష్. రాము, నవీన్, మహేశ్, రాజు, మోరేష్, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం ను కలిసిన ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్, సోయం, సక్కు, విశ్వ ప్రసాద్





*ఆదిలాబాద్ బ్యూరో జనవరి 7, (ప్రజా జ్యోతి )*

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్, మాజీ ఎంపీ సోయం బాపూరావు, ఆసిఫాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, ఆసిఫాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు కొక్కిరాల విశ్వప్రసాద్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలు సమస్యలను సీఎం దృష్టికి తీసుకొచ్చారు. జంగు బాయి ఉత్సవాలకు నిధులు కేటాయించాలని కోరారు. నెల రోజుల పాటు జరిగే జంగు బాయి ఉత్సవాలకు సుదూర ప్రాంతాల నుంచి భక్తులు వస్తారని తెలిపారు. భక్తులకు ఇబ్బంది కలుగకుండా ఏర్పాట్ల కోసం నిధులు మంజూరు చేయాలని కోరారు. టైగర్ జోన్ పరిధిలో అటవీ అధికారులు చెక్ పోస్టుల వద్ద రాత్రి 9.00 గంటల నుంచి చిన్న వాహనాలను నిలిపి వేస్తుండం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన సీఎం రాత్రి వేళల్లో వాహనాలు నిలిపి వేయకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఖానాపూర్, ఆసిఫాబాద్ నియోజకవర్గాల్లో అభివృద్ధి పనుల కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని సీఎం ను కొరారు. సీఎం సానుకూలంగా స్పందించారు.

## నిబంధనలకు విరుద్ధంగా చైనా మాంజా విక్రయించిన, వినియోగించిన చట్టపరమైన చర్యలు...

(మొదటి పేజీ తరువాయి... )

ఉపయోగించి గాలి పటాలు ఎగురవేసే క్రమంలో ఎన్నో పక్షులు, సాధారణ ప్రజలు కూడా ప్రమాదానికి గురవుతారు. అదే క్రమంలో గాలిపటాలు ఎగురవేసే వ్యక్తులు కూడ ప్రమాదానికి గురైన సందర్భాలు అనేకం ఉన్నాయి. ఈ నేపథ్యంలో చైనా మంజా నిషేదించాం అని సీపీ తెలిపారు. చైనా మాంజా పై రాష్ట్ర ప్రభుత్వం నిషేధం విధించింది. పర్యావరణ పరిరక్షణ చట్టం 1986 ప్రకారం అమ్మినా, కొనుగోలు చేసినా నేరమే. చైనా మాంజాను అమ్మితే ఏడేళ్ల జైలు, రూ.10 వేల జరిమానా కూడా వుంటుంది అని తెలిపారు. కమిషనరేట్ పరిధిలో అన్ని ప్రాంతాల్లో చైనా మాంజా విక్రయాలు జరగకుండా తగు చర్యలు తీసుకొవడం జరుగుతొందని ప్రధానంగా ప్రజలు సైతం చైనా మాంజా వినియోగించకుండా ఎవరికి హాని కలగని సాధారణ దారంతో గాలిపటాలను ఎగురవేసుకోవాలని, అలాగే ఎవరైనా చైనా మాంజా విక్రయిస్తున్న, వినియోగిస్తున్న డయల్ 100 నంబర్ కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలనీ పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు.

## ఆదిలాబాద్ ఇన్నొవేషన్ ట్యాంక్ తో సృజనాత్మకతను అన్వేషించండి

(మొదటి పేజీ తరువాయి... )

మార్పును తీసుకురావాలని మేము ప్రోత్సహిస్తున్నాం అన్నారు.

**సమర్పణ కోసం సమస్య థీమ్లు:**

ఆరోగ్య పరిష్కారాలు గ్రామీణ ప్రాంతాలలో ఆరోగ్య సేవల అందుబాటును, శానిటేషన్ ను మెరుగుపరచడం. **నీటి అందుబాటు** – గ్రామాల్లో శుద్ధమైన త్రాగు నీటిని అందించే పరిష్కారాలను సృష్టించడం. **వ్యర్థ నిర్వహణ** – తక్కువ ఖర్చుతో సమర్థవంతమైన వ్యర్థ రీసైక్లింగ్ వ్యవస్థలను అభివృద్ధి చేయడం. **సోలార్ ఎనర్జీ** – గ్రామీణ ఇళ్లకు అందుబాటులో ఉన్న సోలార్ ఎనర్జీ. **వ్యవసాయం** – ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచే అవగాహనతో శక్తివంతమైన వ్యవసాయ పద్ధతులు. **విద్య** – గ్రామీణ విద్యను మెరుగుపరచడానికి టెక్నాలజీ లేదా తక్కువ ఖర్చు పరిష్కారాలు. **మెన్స్ట్రువల్ హైజీన్** – తక్కువ ఖర్చుతో మెన్స్ట్రువల్ హైజీన్ పరిష్కారాలు, అవగాహన **రవాణా** – గ్రామీణ ప్రాంతాలలో సులభమైన రవాణా ఎంపికలు పర్యావరణ పరిరక్షణ పర్యావరణ సంరక్షణ కోసం స్థిరమైన పరిష్కారాలు. యువత భాగస్వామ్యం, యువతకు నైపుణ్య అభివృద్ధి, ఉపాధి అవకాశాలను సృష్టించడం. మీకి సొంత ఆలోచన ఉన్నదా? దాన్ని ఓపెన్ ఎంట్రీగా సమర్పించండి! అని కలెక్టర్ సూచించారు.

**ఎవరెవరు పాల్గొనవచ్చు?**

జిల్లాలోని ప్రతి ఒక్కరికీ వ్యక్తులు లేదా 2–3 మంది సభ్యుల తో కూడిన బృందాలు.
విద్యార్థులు, నిపుణులు లేదా మార్పు తీసుకురావడంలో ఆసక్తి కలిగి ఉన్న ప్రతి ఒక్కరూ పాల్గొనవచ్చు.

**ఇన్నొవేషన్ ట్యాంక్ యొక్క మూడు దశలు:**

ఆలోచన సమర్పణ (జనవరి 5 నుంచి జనవరి 31 వరకు), మీ సమాజంలో ఒక సమస్యను పరిష్కరించడానికి మీ సృజనాత్మక ఆలోచనలను సమర్పించండి. సులభంగా అమలు చేయగల ప్రాక్టికల్ పరిష్కారాలపై ఆలోచించండి. ప్రోటోటైప్ అభివృద్ధి (ఫిబ్రవరి 16–నుంచి మార్చి 31 వరకు) ఎంచుకున్న ఆలోచనలు ప్రోటోటైప్ అభివృద్ధి దశలోకి వెళ్ళిపోతాయి. మీ ఆలోచన ఎలా పనిచేస్తుందో చూపించే సులభమైన మోడల్ లేదా పరిష్కారాన్ని రూపొందించడానికి అవకాశం ఉంటుంది.
చివరి మూల్యాంకనం & అవార్డులు (ఏప్రిల్ 1 నుంచి ఏప్రిల్ 10 వరకు) చివరి ప్రోటోటైపులను మూల్యాంకనం చేయబడుతుంది. ఉత్తమ పరిష్కారాలను అవార్డులు అందించబడతాయి. గుర్తింపు పొందిన పరిష్కారాలను వాస్తవ జీవితంలో అమలు చేసేందుకు అవకాశం ఉంటుంది. తద్వారా పాజిటివ్ మార్పు సృష్టించబడుతుంది.

**ఎందుకు పాల్గొనాలి?**

మీ ఆలోచనలను ప్రాక్టికల్ పరిష్కారాలుగా మార్చడానికి మెంటరషిప్, మద్దతు.
మీ సమాజంలో సానుకూల ప్రభావం సృష్టించే అవకాశం.
అద్భుతమైన ఆలోచనలకు అవార్డులు, గుర్తింపు, సర్టిఫికెట్లు. సమస్యలను పరిష్కరించే, ఇన్నోవేషన్ లో విలువైన అనుభవం పొందండి.

**ముఖ్యమైన సమయరేఖ:**

ఆలోచన సమర్పణ కాలం: జనవరి 5 నుంచి–జనవరి 31 వరకు.
ఆలోచన మూల్యాంకనం: ఫిబ్రవరి 1 నుంచి ఫిబ్రవరి 14 వరకు.
ప్రోటోటైప్ అభివృద్ధి: ఫిబ్రవరి 16 నుంచి మార్చి 31 వరకు.
చివరి మూల్యాంకనం & అవార్డులు: ఏప్రిల్ 1 నుంచి ఏప్రిల్ 10 వరకు.

**ఎలా దరఖాస్తు చేసుకోవాలి?**

మీ ఆలోచనలను సమర్పించడానికి కింది లింక్ లో అప్లికేషన్ ఫారం నింపండి. ఆలోచించండి, సృజనాత్మకంగా ఆలోచించండి, ఈ ప్రేరణాత్మక కార్యక్రమంలో భాగంగా మార్పు తీసుకురావడానికి చేరండి!

**గూగుల్ ఫార్మ్ లింక్:**

https://docs.google.com/forms/d/e/1FAIpQLSewh4YyP0YZVsIDH80UX-LyonZXJeg4aq6JAp0ZsvKK-WNfnQ/viewform?usp=dialog
లేదా
మీ ఆలోచనలను సమర్పించడానికి కింది QR కోడ్ ను స్కాన్ చేయండి. అని కలెక్టర్ సూచించారు.

# గ్రామాల అభివృద్ధికి కృషి ఎమ్మెల్యే అనిల్ జాదవ్





**బోథ్, జనవరి 7 (ప్రజా జ్యోతి )**

బోథ్ మండలంలోని నాగపూర్ గ్రామంలో మంగళవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పర్యటించి పలు పనులకు భూమి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవనం కమ్యూనిటీ షెడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ముందుగా గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యేకి గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలోని జగదాంబ దేవి, సేవాలాల్ మహరాజ్ హనుమాన్ ఆలయాలలో పూజలు చేశారు. ఈ క్రమంలోనే గ్రామంలో గల అంగన్ వాడి కేంద్రాన్ని పరిశీలించారు. అలాగే గ్రామస్తులతో ముచ్చటిస్తూ పర్యటించారు. అనంతరం గ్రామస్తులతో మాట్లాడుతూ సమస్యలు ఏవి ఉన్న ధైర్యంగా ముందుకు వచ్చి నమ్మకంతో అడగండి కచ్చితంగా గ్రామాన్ని అందరం కలిసి అభివృద్ధి చేసుకుందామన్నారు. ముఖ్యం గా గ్రామాల అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వేంకటేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించిన జాతీయ, రాష్ట్ర కాంగ్రెస్ ప్రముఖులు





**ఆదిలాబాద్ బ్యూరో జనవరి 7, (ప్రజా జ్యోతి )**

ఆదిలాబాద్ లో జరిగిన కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ మీ టింగ్ కు వచ్చిన ఏఐసీసీ జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి దీపాదాస్ మున్షి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ సెక్రెటరీ విశ్వనాథన్, ప్రోటోకాల్ చీఫ్ హర్కార వేణుగోపాల్, ఎ మ్మెల్సీ దండె విఠల్, జీసీసీ చై ర్మన్ కోట్నాక్ తిరుపతి, టీపీసీ సీ సెక్రటరీ సత్తు మల్లేష్, మాజీ ఎంపీ వేణుగోపాల చారి, మా జీమంత్రి ఇంద్రకరణ్ రెడ్డి తది తర నేతలు ఆదిలాబాద్ అసెం బ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి తో కలిసి స్థానిక మార్వాడి ధ ర్మశాలలోని వేంకటేశ్వర ఆల యాన్ని దర్శించారు. ఆలయ ప్రధాన అర్చకులు వారికి పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ఆలయం చుట్టు ప్రదక్షిణలు చే యించి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అతిథులకు ఆలయ విశిష్టతను తెలిపారు. అనంతరం చేతులకు కంకణాలు ధరింప చేసి శాలువాలతో సత్కరించారు. తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు.

## సరఫరా ఆధారులపై నియంత్రణ లేకే ఈ అక్రమాలు ...

# నాసిరకం గుడ్లతో పౌష్టికాహార సరఫరాకు తూట్లు

**బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి 7, జనవరి**

బజార్హత్నూర్ మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రాలకు సరఫరా అవుతున్న కోడిగుడ్లపై ఆరోపణలు వెల్లువెతుతున్నాయి ప్రభుత్వం కట్టడి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నా నాసిరకం కోడి గుడ్లు తక్కువ బరువు ఉన్నవి నిలువ అయినా కోడి గుడ్లను సరఫరా జరుగుతోంది ఉన్నత స్థాయి అధికారులు నుంచి జిల్లా స్థాయి అధికారుల వరకు పర్యవేక్షణ లోపం కారణంగా ఇలా నాసిరకం గుడ్లు సరఫరా అవుతున్నాయని తెలుస్తోంది గుడ్లను సరఫరా చేసే కాంట్రాక్టర్లను నియంత్రించ లేకపోవడం వల్ల ఈ పరిస్థితి తలెత్తిందని సిబ్బంది వాపోతున్నారు మంచి పౌష్టిక ఆహారం అందించాలన్న ప్రభుత్వ ఉద్దేశానికి కొందరు తూట్లు పొడుస్తున్నారు అంగన్వాడీలో పౌష్టికాహారం అందని ద్రాక్ష అలాగే మారుతుంది, ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేక తక్కువ పరిమాణం కలిగిన గుడ్లు సరఫరా చేస్తూ కాంట్రాక్టర్లు అక్రమాలకు పాల్పడుతున్నారని విమర్శలు వస్తున్నాయి కోడి గుడ్లు సరఫరా లో పెద్ద ఎత్తున అక్రమాలు జరుగుతున్న ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవడం లేదని చెబుతున్నారు జిల్లాలో ఐసిడిఎస్ విభాగం కింద పని చేసే అధికారులు నాసిరకం గుడ్లు సరఫరా చేసిన పట్టి పట్టనట్లు వారు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి బహిరంగ మార్కెట్లో పెద్ద సైజు వస్తుంటే, అంగన్వాడీలకు సరఫరా చేసే కోడిగుడ్లలో చిన్న సైజు రావడం సార్వత్ర విమర్శలకు దారితీస్తోంది అధికార వర్గాల పరిశీలన సమయంలో పెద్ద సైజు కోడిగుడ్లకు ఆమోదం తెలిపిన ఆ తర్వాత అంగన్వాడీ కేంద్రాలకు చేరే సమయానికి చాలా చిన్న సైజు గుడ్లు వస్తున్నాయని తెలుస్తోంది దీనికి కారణం అధికారులు



కాంట్రాక్టర్లు లాలూచీ వ్యవహారమేనని ఆరోపణలు వస్తున్నాయి ఇందుకు అధికారులను నిందించాలా,? లేక కోడిగుడ్లు సరఫరా కాంట్రాక్టర్ను నిందించాలా,? అనే ప్రశ్న ఉత్పన్నమవుతోంది , పెద్ద చిన్న కోడి గుడ్లు కలిపి పంపిణీ జరుగుతోందని పలువురు చెబుతున్నప్పటికీ వాస్తవం మరోలా ఉందని ఆరోపణలు ఉన్నాయి కోడి గుడ్లు గ్రీటింగ్ చేసిన తర్వాత పెద్దగా ఉండేవి ఒక రేటు చిన్నవి తక్కువగా రేటుగా ఉండడంతో ఎక్కువ శాతం చిన్న సైజు కోడిగుడ్లను సరఫరా చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి,ఎక్కువశాతం చిన్న సైజు కోడిగుడ్లను సరఫరా చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి సంబంధిత శాఖలో కీలకంగా వ్యవహరించే కొందరు అధికారుల అండదండలతోనే కాంట్రాక్టర్లు నాణ్యతలేని చిన్న సైజు కోడి గుడ్లను సరఫరా చేస్తున్నట్లుగా విమర్శలు వస్తున్నాయి గుడ్డు బరువు 45 నుంచి 50 గ్రాములు ఉండాలి తూకం వేయగా ఒక్క గుడ్డు 40 గ్రాములు ఉంది, అంగన్వాడీల ద్వారా పంపిణీ చేసే కోడిగుడ్లు వాస్తవానికి ఒక్కోటి 45 గ్రామాల నుండి 50 గ్రాముల బరువు ఉండాలి, అంటే ఒక్క ట్రేలో ఉండాల్సిన 30 కోడిగుడ్లు



1350 గ్రాములు నుండి 1500 గ్రాములు బరువు ఉండాలి కానీ కానీ సగటున ఒక్కో గుడ్డు 40 గ్రాములు ఉండగా ట్రే బరువు 1200 గ్రాములు దాటడం లేదని తెలుస్తోంది కొన్ని ట్రేలు దాదాపు 1500 గ్రాములు అంటే కిలోన్నర బరువుకు కొంచెం అటు ఇటు ఉన్న చాలావరకు తక్కువ బరువుతోని వస్తున్నాయని చెబుతున్నారు నాణ్యతలేని తక్కువ బరువు ఉన్న గుడ్లను పంపిణీ చేయడం ద్వారా కావాల్సిన స్థాయిలో పోషకాలు, గర్భిణీలకు బాలింతలకు చిన్నారులకు అందడం లేదని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి మార్కెట్లో అమ్ముడుపోని గుడ్లను అంగన్వాడి కేంద్రాలకు తరలించి వాటిని అంగన్వాడి కేంద్రాలకు సరఫరా చేస్తున్నారని తెలుస్తోంది, మొత్తం ట్రే గుడ్ల బరువు 1200 గ్రాములకు మించి రావడం లేదని,కానీ రికార్డుల్లో మాత్రం అంతా సరిగానే ఉన్నట్లు, చూపుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి

# కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఆసిఫాబాద్ శాసన సభ్యురాలు కోవ లక్ష్మి



**నార్నూర్ జనవరి 07(ప్రజా జ్యోతి )**

నార్నూరు,గాదిగూడ మండలంలోని 96 లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఆసిఫాబాద్ శాసన సభ్యురాలు కోవ లక్ష్మి ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి వర్యులు శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు పేదింటి ఆడబిడ్డ కానుకగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకం కళ్యాణ లక్ష్మి పథకం అని గుర్తు ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చూస్తామన్నారు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజవర్గం ఇంచార్జ్ శ్యాం నాయక్ మాజీ ఎంపీపీ మోతుబాయ్ మాజీ సర్పంచ్ గజానంద్ నాయక్ విష్ణు రూఫ్ దేవ్ సురేష్, లోకండే దేవరావు హనుమంతరావు తాసిల్దార్ జాడ లింగన్న ఎంపీడీవో జవహర్లాల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎస్ఎ ఉద్యోగుల సమ్మె విరమణ



**నిర్మల్ టౌన్ డిసెంబర్, 7(ప్రజాజ్యోతి )**

నిర్మల్ జిల్లాలో పనిచేస్తున్న సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగుల ఆధ్వర్యంలో గత 29 రోజులుగా కొనసాగుతున్న నిరవధిక సమ్మె మంగళవారం విరమించి విధుల్లో చేరుతున్నట్లు సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు భూసారపు గంగాధర్ తెలిపారు ప్రభుత్వం తమ డిమాండ్లను అంగీకరించి ఆర్థికేతర విషయాలకు నెల రోజులు ఆర్థికపరమైన విషయాల పరిష్కారానికి మూడు నెలల సమయం కోరినందున ప్రభుత్వంపై నమ్మకంతో సమ్మెను తాత్కాలికంగా విరమిస్తున్నట్లు వారు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి గాంధారి రాజా రత్నం, ఠాకూర్ గజేందర్, అవధూత్ నరేష్, గంగాధర్, కండేల రాము, కప్ప సుధాకర్, నరేష్, ముత్యం, సాయినాథ్, రవి, నర్సయ్య, పోచ్చన్న, వెంకటి తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ మండపం, రోడ్ పనులకు శంకుస్థాపన

### చేసిన ఆసిఫాబాద్ శాసన సభ్యురాలు కోవ లక్ష్మి



**నార్నూర్ జనవరి 07(ప్రజా జ్యోతి )**

మండలంలోని నాగల్ కొండ గ్రామంలో కళ్యాణ మండపం మరియు రోడ్ పనులకు శంకుస్థాపన చేసిన ఆసిఫాబాద్ శాసన సభ్యురాలు కోవ లక్ష్మి ఈ సందర్భంగా మాట్లాడుతూ మారుమూల గ్రామంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేయాలని ప్రభుత్వానికి సూచించారు గత ప్రభుత్వంలో అన్ని గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చెప్పటిన ఘనత కేసీఆర్ ది అని గుర్తు చేశారు. గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్ధన్ కాంగ్రెస్ పార్టీ అసిఫాబాద్ నియోజవర్గం ఇంచార్జ శ్యాం నాయక్ మాజీ ఎంపీపీ మోతు ఫోక్స్ చైర్మన్ సురేష్ మాజీ ఎంపిటిసి కళావతి ఉత్తం వసంతరావు తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్రస్థాయికి భాష్యం హైస్కూల్ విద్యార్థి కె దర్శన్ ఎంపిక



**నిర్మల్ టౌన్ డిసెంబర్, 7(ప్రజాజ్యోతి )**

నిర్మల్ పట్టణంలోని ఇటీవల నిర్వహించిన జిల్లా స్థాయి ఇన్స్పైర్ కాంపిటీషన్ లో పాల్గొని రాష్ట్రస్థాయికి నిర్మల్ భాష్యం హై స్కూల్ కు చెందిన విద్యార్థి కె.దర్శన్(9వ తరగతి) ఎంపికయ్యాడని పాఠశాల ప్రిన్సిపాల్ ప్రశాంత్ తెలిపారు. ఎంపికైనందుకు పాఠశాల ప్రెసిడెంట్ పూంద్రు సుధాకర్ రెడ్డి, డైరెక్టర్ ప్రియాకపిల్, కరస్పాండెంట్ కౌశిక్ హర్షం, నిఖిల్ వ్యక్తం చేశారు, సోమవారం రోజు రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొన్నారని. భాష్యం పాఠశాల యాజమాన్యం అత్యంత ప్రతిభ కనబర్చాలని ఆశీస్తూ వారికి శుభాకాంక్షలు తెలిపారు.

## దన్నూర్ బి గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే అనిల్ జాధవ్





**బోథ్, జనవరి 7 (ప్రజా జ్యోతి )**

బోథ్ మండలంలోని దన్నూర్ బి గ్రామంలో మంగళవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, మహిళలతో ముచ్చటించారు. బీఆర్ఎస్ నాయకులు జక్క బాపురెడ్డి నివాసానికి విచ్చేసిన ఎమ్మెల్యేకి బాపురెడ్డి కుటుంబ సభ్యులు సన్మానించారు. అనంతరం గ్రామంలోని ఎలేటి జైపాల్ రెడ్డి మాతృమూర్తి ఇటీవల స్వర్గస్తులైన విషయం తెలుసుకుని దామెర్లరాజేశ్వర్ రెడ్డి మారసుధాకర్ రెడ్డి కాలికి దెబ్బతగిలి అనారోగ్యం పాలైన కారణంగా ఈ క్రమంలో పలువురిని పరామర్శించి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హిందూ స్మశాన వాటిక ఆక్రమణను అరికట్టాలి




**నిర్మల్ టౌన్ డిసెంబర్, 7(ప్రజాజ్యోతి )**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని గొల్లపేట్ కాలనీలో బీసీ స్మశాన వాటికను కబ్జా చేస్తున్న వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ కార్యాలయంలో అదనపు ఎస్పీకి మంగళవారం రోజున వినతిపత్రం అందజేశారు. ఎన్నో ఏళ్లుగా కాలనీలో స్మశాన వాటిక ఉందని కానీ అన్య మతస్థుడు దొంగ పట్టాలు సృష్టించి స్మశాన వాటికను ఆక్రమించే ప్రయత్నం చేస్తున్నారని, వెంటనే కబ్జాకు ప్రయత్నిస్తున్న వ్యక్తిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

# జాతీయ, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఘన సన్మానం

### రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో.

**ఆదిలాబాద్ బ్యూరో జనవరి 7, (ప్రజా జ్యోతి )**





అదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశానికి హాజరైన జాతీయ నాయకులను మంగళవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీ కాంత్ రెడ్డి ఆ ధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. బోరంచు శ్రీకాంత్ రెడ్డి నివాసంలో ఏఐసిసి ఇంచార్జి శ్రీమతి దీపాదాస్ మున్షీ, టీపీ సీసీ అధ్యక్షులు మహేష్ కుమా ర్ గౌడ్ కి , ఏఐసిసి కార్యదర్శి విశ్వనాథ్ పెరుమాళ్, ప్రోటోకాల్ చైర్మన్ వేణుగోపాల్ లను ఘనంగా సన్మానించారు. ఆది లాబాద్ జిల్లా పర్యటనలో భా గంగా ఏఐసిసి ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జి దీపా దాస్ మున్షీ, టీపీ సీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఏఐ సిసి కార్యదర్శి విశ్వనాథ్ పెరుమాళ్, ప్రోటోకాల్ చైర్మన్ వేణుగోపాల్ మంగళవారం జిల్లా కేంద్రంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజ లు నిర్వహించారు. అనంతరం మావల లోని తెలంగాణ కిసా న్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి నివాసానికి వారి ఆతిథ్యం మేర కు వచ్చిన సందర్భంగా బోరం చు కు టుంబ సభ్యులు, పార్టీ శ్రేణులతో కలిసి అతిథులను ఘనంగా శాలువాతో సన్మానించారు. అనంతరం జిల్లాలోని రాజకీయాలపై, సమస్యలపై చ ర్చిం చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మె ల్సీ దండే విట్టల్, కరీంన గర్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేష్, మాజీ మంత్రి వేణుగోపాల చారి, జిసిసి చైర్మన్ కొట్నాక తిరుపతి, ఆదిలాబాద్ పార్లమెంటు ఇంచార్జి ఆత్రం సుగుణక్క, నియోజకవర్గ ఇంచా ర్జిలు ఆడే గజేందర్, కంది శ్రీని వాస్ రెడ్డి, శ్యామ్ నాయక్, తలమడుగు మాజీ జడ్పిటిసి గోక గణేష్ రెడ్డి, సారంగాపూర్ మాజీ జెడ్పిటిసి పత్తి రాజేశ్వర్ రెడ్డి, ఏఐసిసి మెంబర్ నరేష్ జాదవ్, మున్సిపల్ మాజీ కౌ న్సిలర్లు, కౌన్సిలర్లు, యువజన కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ, సీని యర్ కాంగ్రెస్ నాయకులు , కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ టీచర్లు, ఆయాల సమస్యలు పరిష్కరించాలి

### కలెక్టరేట్ ఎదుట ధర్నా

**ఆదిలాబాద్ బ్యూరో జనవరి 7, (ప్రజా జ్యోతి )**



అంగన్వాడీ టీచర్లు, ఆయాలు ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఏఐటియుసి నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం అల్ ఇండియా అంగన్వాడీ టీ చర్స్ & ఆయా ఫెడరేషన్ జాతీ య కమిటీ పిలుపు మేరకు కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధ ర్నాకు ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎస్ విలాస్ ముఖ్య అ తిథి గా పాల్గొన్నారు. కామ్రేడ్ ఎస్ యన్ రెడ్డి, ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు, కామ్రేడ్ కే శ్రీనివాస చారి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కామ్రేడ్ ఎస్ విలాస్ మాట్లాడుతూ అంగన్వాడీలను శ్రమ దో పిడీ ఎవరో కాదు ప్రభుత్వమే చేస్తుందని అన్నారు. అంగన్వా డీ లను ప్రభుత్వ ఉద్యోగులు గా గుర్తించాలని డిమాండ్ చే శారు. అంగన్వాడీ టీచర్లు, ఆ యాలకు కనీస వేతనాలు ₹. 26,000/– చెల్లించాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో టీచ ర్లు, ఆయాల ఖాళీలను వెంట నే భర్తీ చేయాలనీ అన్నారు. యూనియన్ నిర్ణయం ప్రకారం ఇంచార్జి సెంటర్లను నడపమని అన్నారు. పీషన్ అప్ ను తొల గించాలని అన్నారు. వీరి కి చ నిపోతే మట్టి ఖర్చుల కింద 20,000/– చెల్లించాలని అన్నారు. సెంటర్ లకు టేబుల్, కుర్చీలు, మంచి నీరు, మరుగు దొడ్డీల సౌకర్యం కల్పించాలని అన్నారు. కేంద్రాలకు నాణ్యమైన పు డ్ ను అందించాలని, మెస్ చార్జలు పెంచాలని డిమాండ్ చేశారు. పదవి విరమణ బెనిఫిట్ ₹. 2 లక్షలు టీచర్ కు, అయాకు 1 లక్ష ఇవ్వాలని, మి నీ అంగన్వాడీ లను మెయిన్ అంగన్వాడీలుగా చేసి మెయిన్ అంగన్వాడీల జీతాలు బకాయిలతో చెల్లించని అన్నారు. కామ్రేడ్ శ్రీనివాస చారి మాట్లా డుతూ అంగన్వాడీలకు ప్రతి నెల 1వ తేదీన వేతనాలు చెల్లించాలని అన్నారు, సమ్మె కాలపు జీతాలు చెల్లించాలని, సమ్మె కాలంలో పెట్టిన కేసులు ఎత్తివేయాలని అన్నారు. వీరి కి రిజిస్టట్ లు అందించాలని, జిరాక్స్, స్టేషనరీ డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రు కామ్రేడ్ ఎస్ యన్ రెడ్డి మాట్లా డుతూ అంగన్వాడీలకు ఏ షరతులు లేకుండా సూపర్ వైజర్ ప్రమోషన్ లు ఇవ్వాలని అన్నారు, ఆరోగ్య లక్ష్మి బిల్లు లు, స్టేషనరీ బిల్లులు వెంటనే చెల్లించాలని అన్నారు. కామ్రేడ్ రమాదేవి, యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడీ ల కు ప్రభుత్వ పనులు చెబుతు న్నారు కాని తమ సమస్యలు తీర్చడం లేదన్నారు. వెంటనే తమ సమస్యలు పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో కే. రాణి, రాష్ట్ర సమితి స భ్యులు, దయాసాగరి, జిల్లా కోశాధికారి, అర్చన, జయంతి మాల, లావణ్య తదితర అంగ న్వాడీ టీచర్లు, ఆయా లు పాల్గొన్నారు.

# పాఠశాలలో ఎన్నికల ప్రచారాన్ని అనుమతించొద్దు

### – ప్రభుత్వ నిబంధనలు పట్టించని పాఠశాలల అనుమతులు రద్దు చేయాలి – ఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నీరటి రామ్ ప్రసాద్

**నస్పూర్, జనవరి 7 (ప్రజాజ్యోతి ):**



కొందరు ఎమ్ఎల్సీ ఆశావహుల అభ్యర్థులు జిల్లాలోని కొన్ని పాఠశాలల్లో పాఠశాల సమయంలోనే ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తూ పాఠశాల యొక్క సామరస్యాన్ని పాడుచేస్తున్నారని నవతరం స్టూడెంట్ ఫెడరేషన్ (ఎన్ఎస్ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు నీరటి రామ్ ప్రసాద్ తెలిపారు. మంగళవారం జిల్లా విద్యాశాఖ అధికారికి ఎన్ఎస్ఎఫ్ పక్షాన వినతిపత్రాన్ని అందించి మాట్లాడుతూ, గత కొన్ని రోజుల నుండి కొందరు ఎమ్ఎల్సీ అభ్యర్థి ఆశావహులు పాఠశాల సమయాలలో కొన్ని పాఠశాలలోని ఉపాధ్యాయులతో పాఠశాలల సమయంలోనే తమ ప్రచారాన్ని నిర్వహిస్తున్నారని, కనీసం ఎన్నికల నోటిఫికేషన్ కూడా రాకుండానే ఇలా పాఠశాల సమయాలలో ప్రచారాలు చేస్తూ విద్యార్థులకు విద్యను అందించే దేవాలయం లాంటి పాఠశాలల్లో ఇలా తమ యొక్క ప్రచారాన్ని నిర్వహించడం, వారికి యాజమాన్యాలు సహకరించడం కూడా ముమ్మాటికీ తప్పేనాని తెలిపారు. డి ఈఓ జిలాల్లోని అన్ని పాఠశాలలకు వాటి సమయాలలో, పాఠశాలల్లో ప్రలోభాలకు గురిచేసే ప్రచారాలను నిర్వహించకుండా ఆదేశాలను ఇవ్వాలని, ఇలా చేస్తున్న పాఠశాలలపై కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, కొన్ని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ఇష్టారీతిన కనీస వసతులు కూడా లేకుండా పాఠశాలలు నిర్వహిస్తున్నారని విద్యాశాఖ అధికారులు కూడా కొందరు ఇలాంటి యాజమాన్యాలకు కొమ్ముకాస్తున్నట్టు వార్తలు వస్తున్నాయని తెలిపారు. కనీస అవసరాలను కూడా పాఠశాలలో అందించకుండా ధనార్జనే ధ్యేయంగా పాఠశాలలను నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖ లోని కొందరు అధికారులు ప్రైవేట్ యాజమాన్యాలకు కొమ్ముకాస్తున్నట్టు నిర్ధారణ అవుతుందని, నిజంగా విద్యాశాఖ అధికారులు విద్యార్థులకు న్యాయం చేయాలనుకుంటే ఇలాంటి పాఠశాలల యొక్క అనుమతులను వెంటనే రద్దు చేసి తమ నిబద్ధతను నిరూపించుకోవాలన్నారు.

# అదిలాబాద్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపన చేసిన ఎంపీ జి.నగేష్





**ఆదిలాబాద్ బ్యూరో జనవరి 7, (ప్రజాజ్యోతి)**

పీఎం జన్మాన్ నిధులు, ఆర్టికల్ 275 నిధుల నుంచి మినీ గురుకులాల భవనాలు, ఆశ్రమ పాఠశాల, డార్మెటోరీ, మల్టిపర్పస్‌భవన్‌నిర్మాణానికి మంగళవారం పార్లమెంట్ సభ్యులు జి.నగేష్ ఆదిలాబాద్ శాసన సభ్యులు పాయల్ శంకర్ తో కలిసి శంకుస్థాపనలు చేశారు. ఆదిలాబాద్ నియోజకవర్గం బేల మండలంలోని సదల్‌పూర్‌లో 40 లక్షలతో అదనపు గదుల నిర్మాణానికి, పోనల దేవజీ గుడలో మల్టి పర్పస్ సెంటర్ నిర్మాణానికి రూ.60 లక్షలతో మంజూరు అయిన వాటికి శంఖుస్థాపన చేశారు. సయిద్‌పూర్‌లో 50 లక్షలతో ఆశ్రమపాఠశాలలో డార్మెటరీ గదుల నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు దత్త గణేష్, రాము, నవీన్ మహేష్ రాజు మోరేష్ తదితరులు పాల్గొన్నారు.

## 100 రోజుల్లో టిబి రహిత జిల్లాగా ఆదిలాబాద్

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో జనవరి 7, (ప్రజాజ్యోతి)**

వంద రోజుల్లో ఆదిలాబాద్ జిల్లాలో టీవీ రహిత జిల్లాగా మార్చడానికి వైద్య అధికారులు కృషిచేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు. డిస్ట్రిక్ట్ హెల్త్ సొసైటీ నేషనల్ టిబి ఎలిమినేషన్ ప్రోగ్రామ్ (ఎన్‌టిఈపి) ద్వారా 100–రోజుల టిబి నిర్మూలన ప్రచార కార్యక్రమంలో భాగంగా మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టరేట్ సిబ్బందికి టీబీ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా టిబి పరీక్షలు నిర్వహిస్తున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిబి రహిత జిల్లాగా తీర్చి దిద్దేందుకు జిల్లాలో 100 రోజుల కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందనీ, ఈ నేపథ్యంలో కలెక్టరేట్ లో ఉన్న ఆయా శాఖల ఉద్యోగులకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందనీ అన్నారు. ముఖ్యంగా వందరోజుల క్యాంపు ప్రోగ్రాంలో జిల్లా జైలు, డైట్ గ్రౌండ్‌లో చండీహోమం దగ్గర, పోలీస్ డిపార్ట్మెంట్ లో ఉన్న సిబ్బందికి, పాఠశాలలు, కళాశాలలు వీటన్నిటిలో డ్రై మూడ్ లో చేయడం జరుగుతుందని, మొబైల్ వ్యాన్ ద్వారా రక్త పరీక్షలు శాంపిల్స్ కలెక్ట్ చేయడానికి వ్యాధి నిర్ధారణ తెలుసుకోవడానికి ఎక్స్ రే కూడా తీయడం జరుగుతుందని, వాటిలో ఏమైనా తెలిస్తే వెంటనే ట్రీట్మెంట్ ఇవ్వడానికి అవకాశం ఉంటుందన్నారు. 200 మంది ఉద్యోగులకు రక్త పరీక్షలు, ఎక్సరే, టీబీ తో పాటు ఇతర వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమం నిర్వహించిన డిఎం అండ్ హెచ్ ఓ ధన్యవాదాలు తెలియజేస్తూనే మిగతా చోట్ల కూడా ఇలాంటి క్యాంపులు ఏర్పాటు చేసి స్క్రీనింగ్ టెస్ట్ లు చేయాలనీ,



ముఖ్యంగా మీ అందరికీ తెలుసు చైనా నుండి కొత్త వైరస్ బెంగళూరులో ఆ వ్యాధి లక్షణాలు రావడం జరిగిందని, హెల్త్ డిపార్ట్మెంట్ ఇదివరకే మనకు సూచనలు ఇవ్వడం జరిగిందని, కొత్తగా వచ్చే వైరస్ నుండి మనకు మనం కాపాడుకోవాలంటే ఇంతకుముందు ఎలాంటి జాగ్రత్తలు తీసుకున్నామో వాటిని పాటించడం అలవర్చుకుంటే ఈ వ్యాధి నుండి మనం రక్షించుకోబడతాం అని అన్నారు. మామూలు లక్షణాలు గల ఫ్లూ లానే ఉండి దీనివల్ల దగ్గు జలుబు వస్తుందని, ఇది ఇతరులకు కూడా వ్యాప్తి చిందే అవకాశం ఉంటుంది కాబట్టి మనం కొంచెం గుంపులుగా ఒకే చోట ఉండకుండ ఇలాంటి వ్యాధి లక్షణాలు ఉన్న వ్యక్తులు బయటకు వెళ్లకుండా ఇంటిలోనే ఉండాలని, డాక్టర్ను సంప్రదించి సరియైన మందులు వాడి తగ్గించుకోవాలన్నారు. ఇలా చేస్తే వ్యాధిని త్వరగా నిర్మూలించుకోవచ్చని, ముఖ్యంగా చిన్నపిల్లలు పెద్ద వయసు గలవారు కొంచెం జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, డిఎం అండ్ హెచ్ ఓ నరేందర్, రాథోడ్, టిబి అధికారి సుమ, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయల్లో చిత్తశుద్ధితో పని చేసిన నేత రోకొండ్ల రమేష్

### ఆయన మృతి బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటు

### మాజీ మంత్రి జోగు రామన్న

**ఆదిలాబాద్ బ్యూరో జనవరి 7, (ప్రజాజ్యోతి)**

ప్రజలకు మంచి చేయాలన్న తలంపుతో రాజకీయాల్లో చిత్త శుద్ధితో పని చేసిన నేత రోకండ్ల రమేష్ అని, నిస్వార్ధంగా ప్రజాహితం కోసం ఆయన నిరంతరం కృషి చేశారని మాజీ మంత్రి, బీ.ఆర్.ఎస్ జిల్లా అధ్యక్షులు జోగురామన్న అన్నారు. బీ ఆర్.ఎస్ సీనియర్ నేత రోకండ్ల రమేష్ ఇటీవల గుండెపోటుతో అకాల మరణం చెందిన నేపథ్యంలో మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో సంతాప సభను ఏర్పాటు చేశారు. బీ ఆర్ ఎస్ నేతలతో పాటు అఖిల పక్ష రైతు సంఘాల ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులూ ఈ సమావేశంలో పాల్గొన్నారు. రోకండ్ల రమేష్ చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటించి ఘన నివాళి సమర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. రోకండ్ల రమేష్ రాజకీయ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని, మృదుస్వభావిగా, మంచి మనిషిగా ఆయన సాధించిన పేరు చిరస్మరనీయంగా నిలిచిపోతుందని, నాయకులు స్మరించుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జోగురామన్న మాట్లాడుతూ 1984 లో రోకండ్ల రమేష్ చేతుల మీదుగానే టిడిపి పార్టీ సభ్యత్వం తీసుకుని తాను రాజకీయ రంగ ప్రవేశం చేసిన విషయాన్నీ గుర్తు చేశారు. ఆనాటి నుండి తనకు ఆప్త మిత్రుడిగా, సోదరుడిగా మెలుగుతూ రాజకీయ ప్రస్థానం కొనసాగించామని పేర్కొన్నారు. రాజకీయాల్లో ఒడిదొడుకులను సమర్థంగా ఎదుర్కొంటూ ప్రజలకు మేలు చేయాలన్న సదుద్దేశంతో ముందుకు సాగినట్లు తెలిపారు. తనతో ఉన్న సుదీర్ఘ అనుభవాలను గుర్తు చేసుకున్నారు. రోకండ్ల రమేష్ హటాత్తుగా దూరమవుతాడని భావించలేదని, ఆయన మృతి అత్యంత బాధాకరమని అన్నారు. రైతు ఉద్యమల్లోనూ చురుగ్గా పాల్గొన్నారని తెలిపారు. రోకండ్ల రమేష్ అందించిన స్ఫూర్తి ఎప్పటికీ నిలిచిపోతుందని, ఆయన అందించిన సేవలు మరవలేనివని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు విజ్జగిరి నారాయణ, దర్శనాల మల్లేష్ (సిపిఎం) చిలుక దేవి దాస్ (సిపిఐ), అగ్గిమల్ల గణేష్ (డిఎస్ పి), దాండిగే సందీప్, (బహుజన అఘాడి మంచ్) జగన్‌సింగ్ సిపిఐఎంఎల్ మాస్‌లైన్, రైతు సంఘం నాయకులు బండి దత్తాత్రి, లోకారి పోశెట్టి, కొండ రమేష్, సంగెపు బొర్రన్న, అన్నమొల్ల కిరణ్, బొజ్జ ఆశన్న, సచిన్, బి ఆర్ఎస్ నాయకులు యాసం నర్సింగ రావు, యూనిస్ అక్బని, లింగా రెడ్డి, సాజిదోద్దీన్, మెట్టు ప్రహ్లాద్, జహూర్, కస్తాల ప్రేమల, తదితరులు పాల్గొన్నారు.



## కేంద్ర రైల్వే శాఖామంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి నేతలు

### ఆర్మూర్ – నిర్మల్ – అదిలాబాద్ రైల్వేలైన్‌పై చర్చ

### నిర్మల్ రైల్వేలైన్‌పై కేంద్ర మంత్రి తీపి కబురు



**నిర్మల్ అర్బన్ జనవరి 7 (ప్రజాజ్యోతి)**

బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ మంగళవారం ఢిల్లీ లో కేంద్ర రైల్వే శాఖామంత్రి మంత్రి అశ్విని వైష్ణవ్ ను మర్యాదపూర్వకంగా కలిసి తెలంగాణ రాష్ట్రంలో కొత్త రైల్వే లైన్ విస్తరణ పనుల గురించి చర్చించారని విశ్వసనీయ సమాచారం. ముఖ్యంగా నిర్మల్ జిల్లా ప్రజల చిరకాల కోరిక ఆర్మూర్ నుంచి అదిలాబాద్ వయా నిర్మల్ రైల్వే లైన్ ను వారి దృష్టికి తీసుకువెల్లడంతో, కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించి రైల్వే లైన్ కు సంబంధించి హామీ ఇచ్చారన్నారు. తెలంగాణలో రైల్వే ప్రాజెక్టుల అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందన్నారు.

## మోసాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

### ఆర్థిక అక్షరాస్యత సంస్థ కౌన్సిలర్ సంతోష్



**ఇచ్చోడ రూరల్ జనవరి 7, (ప్రజాజ్యోతి)**

ఆర్థిక సైబర్ నేరాలు అధికమవుతున్నాయని, సైబర్ నేరస్తులు చేస్తున్న మోసపూరిత ఫోన్ కాల్స్ బారిన పడకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలని, ఆర్థిక అక్షరాస్యత సంస్థ కౌన్సిలర్ సంతోష్ తెలిపారు. ఇచ్చోడ మండలంలోని ఆడేగామ గ్రామ అంగన్వాడి కార్యాలయంలో గ్రామస్తులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సైబర్ నేరస్తులు ఓటీపీలు, మొబైల్ లింక్ వాట్సాప్ గ్రూపులలో పంపిస్తున్నారని అటువంటి లింకులు, ఓటీపీల నుండి దూరంగా ఉండాలని అన్నారు. బ్యాంకులకు సంబంధించిన ఎటువంటి వివరాల కొరకైనా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత ఎల్లవేళలా పనిచేస్తుందని, ఎటువంటి సమాచారం కావాలన్నా ఆఫీసులో సంప్రదించాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆర్బిఐ నూతన క్యాలెండర్లను గ్రామస్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ స్వప్న గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణంలో రక్తదాన శిబిరం ఏర్పాటు



**మావలా జనవరి 7, (ప్రజ్యాజ్యోతి)**

ఆదిలాబాద్ జిల్లా టీ. జి. స్. ఆర్ టీసి ప్రయాణ ప్రాంగణంలో తేది 08-01-2025 బుధవారం రోజున ఉదయం 10:00 గంటలకు మెగా రక్తదాన శిబిరం ప్రారంభించనున్నట్లు డిపో మేనేజర్ కల్పనా ఒక ప్రకటనలో తెలిపారు రక్తదానం చేయడం వల్ల ఒక నిండుప్రాణాన్ని కాపాడిన వలం అవుతామని యువత స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేయాలనీ, రక్తదానం చేయడం వల్ల కాన్సర్ ముప్పు తగ్గుతుందని బరువు తగ్గడం లివర్ సమస్యలు తగ్గడం వంటి ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయని, "రక్తదానం ప్రాణధానమని" ఆర్టీసీ డిపో మేనేజర్ కల్పనా తెలిపారు.

## పత్తి గటాన్ పడి కూలి మృతి

–బోథ్ స్వప్న జిన్నింగ్ లో ప్రమాదం

–ప్రమాద వశాత్తు కూలి మృతి

–బోథ్, సబ్ ఇన్స్పెక్టర్ ఎల్ ప్రవీణ్



**బోథ్, జనవరి 7 (ప్రజా జ్యోతి )**

బోథ్ మండల కేంద్రంలోని స్వప్న జిన్నింగ్ లో ప్రమాద వశాత్తు ఓ కూలి మరణించిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. ఈ సందర్భంగా ఎస్సై ఎల్ ప్రవీణ్ తెలిపిన వివరాల ప్రకారం మరణించిన వ్యక్తి కాటన్ జిన్నింగ్ ఫ్యాక్టరీలో పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు ఆయనపై గటాన్ పడి మృతి చెందినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. మరణించిన వ్యక్తి ఆదిలాబాద్ పట్టణంలోని కుర్షిద్ నగర్ కాలనీకి చెందిన గైక్వాడ్ సంతరామ్(54) అనే వ్యక్తి గత 2 నెలలు గా స్థానిక స్వప్న జిన్నింగ్ లో కూలీగా పనిచేస్తున్నట్లుగా తెలిపారు. అలాగే మధ్యాహ్నం 12 గంటల సమయంలో జిన్నింగ్ ఆవరణలో దీపక్ అనే మరో కూలితో కలిసి పత్తి గటాన్ లు ఒక వరుస క్రమంలో పెడుతుండగా ప్రమాదవశాత్తు 1.7 క్వింటాల్లా బరువు ఉన్న గటాన్ సంతరామ్ పై పడటంతో మరణించినట్లు తెలిపారు. దీంతో ఆయన ముఖం చాతి పై గటాన్ బలంగా పడటంతో ఆయనకు తీవ్ర రక్తస్రావం అయి స్పృహ కోల్పోయి పడిపోయాడు. వెంటనే అతనిని స్థానిక ప్రభుత్వ సివిల్ అస్పత్రి కి తరలించి చికిత్సలు చేయించారు. ఈ క్రమంలో చికిత్స పొందుతూ ఆయన మృతి చెందాడు. మృతుడి భార్య గైక్వాడ్ నీలాబాయి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేస్ నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## ఆటో బోల్తా ఒకరి మృతి

పలువురికి గాయాలు





**బజార్ హత్నూర్, జనవరి 7, ప్రజా జ్యోతి**

బజార్హత్నూర్ మండల కేంద్రంలోని కొత్తదేగామా సబ్ స్టేషన్ మూలమలుపు వద్ద వేగంగా వెళ్తున్న ఆటో బోల్తాపడి ఒకరు మృతి చెందగా పలువురికి గాయాలైన ఘటన బజార్హత్నూర్ మండల పరిధిలోని కొత్త దేగామా గ్రామ శివారులో సాయంత్రం చోటుచేసుకుంది అజాగ్రత్తగా నడపడంతో ఆటో బోల్తా పడింది అని అన్నారు ఆటోలో ప్రయాణిస్తున్న మరికొందరికి గాయాలయ్యాయి క్షతగాత్రులను ఆదిలాబాద్ రిమ్స్ కు తరలించి చికిత్స అందిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ అప్పారావు తెలిపారు

# ఎయిర్ ఫోర్స్ రిక్రూట్మెంట్ ను సద్వినియోగం చేసుకోండి






జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 7, (ప్రజా జ్యోతి )**

ప్రభుత్వం నిర్వహిస్తున్న ఎయి ర్ ఫోర్స్ రిక్రూట్మెంట్ ను యువ త సద్వినియోగం చేసుకోవాల ని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సూ చించారు. ఇండియన్ ఎయిర్ ఫోర్స్ రిక్రూట్ మెంట్ అవేర్నెస్ ప్రోగ్రాం పట్టణంలోని ఎస్టియు భవన్ లో ఏర్పాటు చేసిన కా ర్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా పాల్గొ న్నారు. ఈ సందర్భంగా కలే క్టర్ మాట్లాడుతూ యువతకు ఇదొక మంచి అవకాశమని, అగ్నివీర్ వాయుపథకం ను ఇంటర్, డిగ్రీ చదువుతున్న వి ద్యార్థులు దీనిని సద్వినియో గం చేసుకోవాలని అన్నారు. మంగళవారం నుండి (జనవరి 7వ తేదీ నుంచి) జనవరి 27వ తేదీ వరకు ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలనీ, ఆన్లైన్ పరీక్ష మార్చి 22న ఉంటుందని, 01 జనవరి 2005, 01 జూలై 2008 మధ్య జన్మించిన అర్హత గల అవివాహిత స్త్రీ, పురుష అభ్యర్థులు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డి వై ఎస్ఓ వెంకటేశ్వర్లు, సం బంధిత అగ్నివీర్, ఇండియన్ ఎయిర్ ఫోర్స్ అధికారులు, తదితరులు ఉన్నారు.


## పెన్షన్ లు మంజూరు చేయాలి



**బోథ్, జనవరి 7 (ప్రజా జ్యోతి )**

బోథ్ మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వోకు మంగళవారం బోథ్ ప్రాంత బీడీ కార్మికులు నూతన పెన్షన్లు ప్రభుత్వం అందించాలని వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కార్మికులు తెలుపుతూ రాత్రి పగలు తేడా లేకుండా కష్టపడుతూ శ్రమ చేసుకొని బతికే బడుగు జీవులమని తమ పట్ల ప్రభుత్వం ఆలోచన చేసి నూతన పెన్షన్లు అందించాలని కోరారు. అలాగే పది సంవత్సరాలు గడుస్తున్న నేటికీ కొత్త జీవన భృతి అందించలేదని తెలిపారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం తమ గోడు గోసను ఆలకించి జీవన భృతి వీలైనంత తొందరలో ప్రకటించాలని కార్మికులు ప్రధానంగా డిమాండ్ చేశారు. ముఖ్యంగా ప్రజా ప్రభుత్వం తమపై దయ చూపి జీవన భృతి అందించి పుణ్యం కట్టుకోవాలని తెలియజేశారు. అంతేకాకుండా నాలుగువేల పెన్షన్ అందించి ఆశీర్వాదాలు అందుకోవాలని ప్రభుత్వానికి మొర పెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో బీడీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## గవర్నర్ దత్తత గ్రామాల అభివృద్ధి పై సమీక్ష




**ఆదిలాబాద్ బ్యూరో జనవరి 7, (ప్రజా జ్యోతి )**

జిల్లా కలెక్టర్ రాజర్షి షా మం గళవారం ఎన్ఐసి నుండి ప్రిన్సి పల్ సెక్రటరీ గవర్నర్ దాన కిషోర్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ దత్తత తీసుకున్న అదిలాబాద్ లోని మాంగ్లి, బుర్కి హాబిటేశన్ లో చేపడుతున్న అభివృద్ధి పనుల పై సమీక్షించారు. బుర్కీ అం గన్వాడి భవనం, కన్యూనిటి హాల్ పూర్తిచేయడం జరిగిందనీ, రోడ్డు నిర్మించేందుకు మం జూరు కాగా మధ్య మధ్యలో వాగులు ఉండడం తో రోడ్డు నిర్మాణానికి అంతరాయం కలు గుతున్న సందర్భంగా కల్వర్టు నిర్మించేందుకు ప్రతిపాదనలు పంపాలని పంచాయతీ రాజ్ ఈ ఈ శివకుమార్ ను ఆదేశిం చారు.

# సన్ ఎడ్జ్ తో ఎన్నో ప్రయోజనాలు

### దక్షిణ భారత టాప్ లీడర్ హెల్త్ అడ్వైసర్ జిఆర్ఎల్ నర్సింహారావు

**బెల్లంపల్లి, జనవరి 07(ప్రజాజ్యోతి )**

మంచిర్యాల జిల్లా ;తాండూర్ మండలంలో సన్ ఎడ్జ్ తొ ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని దక్షిణ భారత టాప్ లీడర్ హెల్త్ అడ్వైసర్ జిఆర్ఎల్ నర్సింహరావు అన్నారు సన్ఎడ్జ్ స్టోర్ ప్రారంభించారు. నిత్య జీవన విధానంలో రసాయన పరమైనవి కాకుండా ప్రకృతి సహజంగా లభించేవి వాడితే ఆరోగ్యానికి మంచిది అని చెప్పారు. అలాగే వ్యవసాయ రంగంలో కూడా ఇలాంటివి వాడితే అధిక దిగుబడి వస్తుంది అని వారు తెలిపారు. సన్ ఎడ్జ్ తో ఆరోగ్యంతో పాటు ఉపాధి కలుగుతోంది అని, అన్ని రకాల ఉత్పత్తులు కోసం, యువతకి పెట్టుబడి లేకుండా ఉపాధి అవకాశాలు పెంచడం కోసం స్టోర్ ప్రారంభించమని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. స్టోర్లో ఇంటి సామగ్రి, నిత్య అవసరాలు సహజసిద్ధమైనవి లబిస్తాయి. కార్యక్రమంలో సాల్వజి మహేందర్ రావ్ స్టోర్ ఓనర్స్ మిర్యాల నరసింగరావు మాచుకారి సంతోష్, & పుల్లూరి.సంతోష్ .నరేష్ , చంద్ర దాస్,మహేష్. శేష గిరి, శ్రీనివాస్ , దుర్గ,చరణ్ డైమండ్ డైరెక్టర్స్ వేల్పుల రమేష్ పాల్గొన్నారు.





# ప్రమాదం జరిగితే గాని పట్టించుకోరా పొంచి ఉన్న ప్రమాదం



బెల్లంపల్లి, జనవరి 07 (ప్రజా జ్యోతి )

మంచిర్యాల జిల్లా; బెల్లంపల్లి నియోజకవర్గంలో తాండూర్ మండలంలో శ్రీ ఇంక్లెన్ గ్రామపంచాయతీ లో ఎంపీపీఎస్ ఎం.వి.కె 5 పాఠశాల ఆవరణలో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ప్రమాదభరితంగా ఉంది, ట్రాన్స్ ఫార్మర్ కు రక్షణ కవచం ఏర్పాటు చేయాల్సి ఉన్న సంబంధిత అధికారులు ఆ దిశగా ఎటువంటి చర్యలు చేపట్టడం లేదు, దీంతో ట్రాన్స్ ఫార్మర్ పాఠశాల ప్రాంగణంలో ఉంది పిల్లలకు ఎప్పుడు ఏం జరుగుతుందోనని భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు ప్రమాదం జరుగుతే గాని పట్టించుకోరా అని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు, ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్పందించి ట్రాన్స్ ఫార్మర్ కు రక్షణ కవచాలు ఏర్పాటు చేసి ట్రాన్స్ ఫార్మర్ సురక్షితమైన ప్రదేశంలో ఉంచి కంచె ఏర్పాటు చేయాలని ఎంపీపీ ఎస్ పాఠశాల హెడ్ మాస్టర్ శ్రీనివాస్ కోరుతున్నారు.

# కిష్టాపూర్ జడ్పీ కి ఉత్తమ పాఠశాల అవార్డు అందజేత



జన్నారం జనవరి 7 (ప్రజా జ్యోతి న్యూస్)

జన్నారం మన్యూస్(ని కిష్టాపూర్ జడ్పీ పాఠశాలకు జిల్లా ఉత్తమ పాఠశాల అవార్డు లభించింది. హైదరాబాదులో జరిగిన కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం గుండా రాజన్న, ఉపాధ్యాయులు డి. కమలాకర్, మురళికి విద్యా పరిశోధన సంస్థ డైరెక్టర్ రాధారెడ్డి, విద్యాశాఖ కార్యదర్శి నర్సమ్మ చేతులమీదుగా అవార్డును అందుకున్నారు. ప్రత్యేక బోధన అందించి జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించినందుకు ఉత్తమ పాఠశాల అవార్డు లభించింది.

# ప్రభుత్వ బాలికల గృహంలో బాలికకు ఆశ్రయం

**– మంచిర్యాల జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్**



నస్పూర్, జనవరి 7 (ప్రజాజ్యోతి ):

జిల్లా బాలల రక్షణ విభాగం, చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది బృందం మంచిర్యాల రైల్వే స్టేషన్ సమీపంలో కాపాడిన 8 సంవత్సరాల బాలికకు ప్రభుత్వ బాలికల గృహంలో ఆశ్రయం కల్పించడం జరిగిందని జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. గత సంవత్సరం జనవరి 15వ తేదీన మంచిర్యాల రైల్వే స్టేషన్ సమీపంలో 8 సంవత్సరాల బాలిక కాజల్ ను రెస్క్యూ చేయడం జరిగిందని, బాలల పరిరక్షణ సమితి ముందు బాలికను హాజరు పరిచి వారి ఆదేశాల ప్రకారం ప్రభుత్వ బాలికల గృహంలో ఆశ్రయం అందించి సంరక్షణ కల్పించడం జరుగుతుందని తెలిపారు. అప్పటినుండి ఈ బాలికకు సంబంధించి ఎవరు రాలేదని, ఈ బాలికకు సంబంధించి ఎవరైనా ఉన్నట్లయితే తగిన ఆధారాలతో జిల్లా కేంద్రంలోని బాల రక్ష భవన్ / నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయంలో సంప్రదించాలని, వివరాలకు 8886592786, 9441506519, 9908541697 నంబర్లలో సంప్రదించవచ్చని తెలిపారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో సాయి భోజన్

**గర్భిణులకు బాలింతలకు డయాలసిస్ పేషెంట్లకు అన్నదానం**



బెల్లంపల్లి, జనవరి 07(ప్రజాజ్యోతి )

బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం మధ్యాహ్నం సనాతన ధర్మ బాయి జమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ దాతల సహకారంతో గర్భిణులకు బాలింతలకు, డయాలసిస్ రోగులకు, అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్ –రాజేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని, గర్భిణీలు, బాలింతలు, రోగులు, అన్నార్తులు, ఆసుపత్రి సిబ్బంది, సాయి భోజన్ అన్నదాన కార్యక్రమాన్ని వినియోగించుకున్నారు. వారందరూ అన్నదానం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వారికి మరియు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ట్రస్ట్ ద్వారా "ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం–అన్నదానంతో తృప్తి పరుద్దాం" అని ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్–రాజేశ్వరి పిలుపునిచ్చారు. సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందని, మానవ సేవే మాధవ సేవ అని త్రవిద్య, శ్రవిద్య, త్రయాక్షర్ గార్లు తెలిపారు ఈ సేవా కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు కాంపల్లి రాజేశ్వరి, జేరిపోతుల చంద్రకళ జక్కం తిరుపతి, డి మధుకర్ సేవకులు ఈగురపు భాస్కర్, పోతురాజుల తిరుపతి, కాడపాక మహేందర్ ఇప్ప వెంకటేష్, కొండ శ్రీధర్, మరియు దాతలు ,తదితరులు పాల్గొన్నారు.

# నాసిరకం నాణ్యత లోపం

**ప్రభుత్వ సొమ్మును దోచిపెడుతున్న స్థానిక రాజకీయ నాయకుల బినామీ బిచ్చగాళ్ళు**



కొమరం భీమ్ జిల్లా ప్రతినిధి జనవరి 07 ప్రజా జ్యోతి

ప్రభుత్వ పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాల్సింది పోయి ప్రభుత్వ సొమ్మును సదరు కాంట్రాక్టర్లకు అప్పనంగా జిల్లా కేంద్రంలో దోచుపెడుతున్న స్థానిక రాజకీయ నాయకుల బినామీ బిచ్చగాళ్ళు స్థానిక రాజకీయ నాయకుల పేర్లు చెప్పి అందిన కాడికి దోచుకుంటున్న వైనం కొమరం భీం జిల్లా కేంద్రంలో గల రహదారుల పనులలో ఏమాత్రం నాణ్యత ప్రమాణాలు పాటించని సదరు కాంట్రాక్టర్ కు స్థానికంగా అక్రమంగా అక్రిడేషన్ కార్డులు పొంది అవినీతిపరులకు అండగా ఉంటూ అవినీతిని ప్రోత్సహిస్తున్న వారిపై చట్టపర చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది ఇందుకు సంబంధించిన జిల్లా అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో సదరు కాంట్రాక్టర్లు వారికి నచ్చిన రీతిలో పనులు చేపడుతూ నాసిరకం నాణ్యత లోపంతో ప్రభుత్వ పనులు చేపడుతూ ప్రభుత్వ సొమ్మును దోచుకుంటున్నా చూచి చూడనట్లు వేవరిస్తున్న సంబంధిత అధికారులపై చర్యలు చేపడుతూ జిల్లా కేంద్రంలో నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది సదరు కాంట్రాక్టర్ రాజకీయ నాయకులకు పర్సంటేజ్ లు ముడుపులు చెల్లిస్తూ పనులు చేపడుతున్నరన్న ఆరోపణలు లేకపోలే ఇందుకు సంబంధించిన శాఖ అధికారులు పట్టించుకోకపోవడం విడ్డూరం ప్రభుత్వ సొమ్మును ఏం చెక్క అప్పనంగా మింగేస్తున్న సదరు కాంట్రాక్టర్ పై చర్యలు చేపట్టవలసిన అవసరం ఎంతైనా ఉంది

# ఆదిలాబాద్ డిఈఓ ప్రణీత గుండె పోటు తో అస్వస్థత

**ఆసుపత్రి కి తరలింపు, పరామర్శించిన జిల్లా కలెక్టర్**



ఆదిలాబాద్ బ్యూరో జనవరి 7, (ప్రజా జ్యోతి )

ఆదిలాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి ప్రణీత గుండె పోటు కు గురయ్యారు. సోమవారం తన విధులు ముగించుకుని ఇంటికి వెళ్ళి న డిఈఓ సా యంత్రం ఇంటి వద్ద ఒక్క సారి గా గుండె పోటు తో కుప్పకూలి పోయారు. వెంటనే కుటుంబ సభ్యులు హుటాహుటిన ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించా రు. డిఈఓ ప్రణీత ప్రస్తుతం కోలుకుంటున్నారని, ఆరోగ్యం నిలకడగానే ఉందని వైద్యులు తెలిపారు. గుండెపోటుకు గురైఅనారోగ్యం తో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జిల్లా వి ద్యా శాఖ అధికారిణి ప్రణీత ను మంగళవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆసుపత్రికి వెళ్లి ప రా మర్శించారు. ఆరోగ్య పరి స్థితిని డాక్టర్ ను అడిగితెలుసుకున్నారు. కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ ఎలాంటి ఆందోళనకు గురి కాకూడదని, మె రుగైన చికిత్స అందించడం జరుగుతున్నదని, ఆరోగ్యం నిలకడగా ఉందని, కోలు కుంటా రని ధైర్యం చెప్పారు.

# శ్రీ లక్ష్మీ గణపతి శివ మార్కండేయ దుర్గాదేవి ఆలయానికి భారీగా విరాళాలు



నస్పూర్, జనవరి 7 (తెలంగాణ పత్రిక ):

చిర్యాల జిల్లా నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని సిరికే ఆవరణంలో ఉన్న శ్రీ లక్ష్మీ గణపతి శివ మార్కండేయ దుర్గామాత ఆలయానికి ముందు నిర్మిస్తున్న ఆలయం మండప నిర్మాణానికి జక్కుల సర్వేశం కీర్తిశేషులు నిర్మల జ్ఞాపకార్థం 10116/– రూపాయలు, ముక్త లత – మహేష్ దంపతులు 10116/– రూపాయలు ఆలయ కమిటీ సమక్షంలో ఆలయ కమిటీ అధ్యక్షులు సిరిపురం రామన్న, ప్రధాన కార్యదర్శి కొండ శ్రీనివాస్, ట్రెజరర్ కుందారపు రమేష్, ఉపాధ్యక్షులు కట్కూరి రవీందర్, కుందారపు రాములు, కార్యవర్గ సభ్యులు కుడికాల రమేష్, ముఖ్య సలహాదారు గుండు యాదగిరి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడుతూ .... శ్రీ లక్ష్మీ గణపతి శివ మార్కండేయ దుర్గామాత ఆలయానికి అధిక సంఖ్యలో భక్తులు విరాళాలు ఇచ్చి ఆలయ అభివృద్ధికి తోడుపడవలసిందిగా పట్టణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# పురుగుల మందు సేవించి వ్యక్తి మృతి



బెజ్జూర్ జనవరి 7(ప్రజాజ్యోతి )

మండలంలోని గబ్బాయి గ్రామంలో కోరేత ప్రకాష్ పురుగుల మందు సేవించి మృతి చేందాడు . ఎస్సై ప్రవీణ్ కుమార్ తలిపిన ప్రకారం వివారాలోకి వేళ్తే కోరేత ప్రకాష్ అందులగూడ గ్రామానికి చేందినా వాడు. గబ్బాయి గ్రామానికి చెందినలలిత విరి ఇద్దరికీ 13 సంవత్సారాల క్రితం వివాహం అయ్యింది. ఒక కూతురు జన్మించింది. గత మూడు సంవత్సరాల నుండి విరిమద్య గోడవాలు రావాడంతో బార్య ప్రవర్తనా మరకపోవడంతో మనస్థాపానికి గురై పురుగుల మందు సేవించడంతో గమనించిన కుటుంబసభ్యులు ఆసుపత్రికి తరిలించగా మృతి చేందినట్లు ఎస్సై తేలిపారు. కుటింబికులు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమేదు చేసి దార్యాప్తు చేస్తున్నాట్లు తేలిపారు.

## క్రీడా సామాగ్రి పంపిణీ





*బెల్లంపల్లి, జనవరి 07(ప్రజాజ్యోతి )*

తోడే వంశీక్రిష్ణ రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ నాయకులు తాళ్ళపెల్లి భాస్కర్ గౌడ్ తాండూర్ మండల రేచిని గ్రామ పంచాయతీలోని క్రీడాకారులకు క్రీడా సామాగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తాళ్ళపెల్లి భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. యువత చెడు దారి పట్టకుండా ప్రతిరోజు క్రీడలు సాధన చేసి ఆరోగ్యంతో పాటు భవిష్యత్తును కాపాడుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వెంకాగౌడ్, శ్రీకాంత్, షేక్ హైమద్, రమేష్ శ్రీనివాస్, కృష్ణ, లస్మక్క, మల్లక్క, శ్రావణ్, శివ, అశోక్, పర్వతాలు, సాయి, వినోద్, మనోజ్ మరియు గ్రామ యువత పాల్గొన్నారు.

## సమాజంలో జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకం: కేవీపీఎస్, డివైఎఫ్ఐ



*వాంకిడి, జనవరి 07( ప్రజా జ్యోతి )*

కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలానికి చెందిన కృష్ణపల్లిసురేష్ మంగళవారం రోజున ఆసిఫాబాద్ జిల్లా ప్రజా సంఘాల నాయకులు కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దుర్గం దినకర్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తిక్ పాత్రికేయుడికి ఆధిపత్య, ప్రతిఘటన సామాజిక సాంస్కృతిక మాసపత్రిక, ఆచరణవాది కా.టి.ఎన్.వెంకటరమణ. అను రెండు పుస్తకాలను పాత్రికేయడికి అందజేశారు. అనేకమంది కామ్రేడ్స్ సందేశాల ద్వారా వెల్లడించారని, ప్రజా ఉద్యమ శ్రేయోభిలాషులంతా చదవాల్సిన పుస్తకం అన్నారు. సంపాదకీయం, స్వసంత్ర భారతం ఎదుర్కొంటున్న, చర్మకారుల వృత్తిని, వర్గీకరణ సమస్య, సామాజిక న్యాయం కోసం, ఊహించని విషాదం, ఎత్తిన జెండా దించని వాడు, గొప్ప ఆర్గనైజర్, గొప్ప వ్యక్తి. అంశాలపై ఉన్నాయని పుస్తకాలు చదవడం అనేది సమాజంలో ఉన్నత శిఖరాలను అనుకున్న లక్ష్యాన్ని చేరడమేనని తెలిపారు. సొసైటీలో జర్నలిస్టుల సమస్యల, హక్కుల జర్నలిస్టుల జీవనాధార వృత్తి పాత్ర వివరిస్తూ మాట్లాడారు తెలంగాణ రాష్ట్ర సాధనలో అలుపెరుగని జర్నలిస్టుల పాత్ర కీలకంగా ముద్రపడి వుందని, జర్నలిస్టులు సామాజిక సేవలో చావు వచ్చే వరకు 24 గంటలు నిమగ్నమై ఉంటారని వెల్లడించారు. సమాజంలో జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకమంటూ చెప్పుకొచ్చారు. జర్నలిస్టుల ఏలాంటి సమస్యలు ఐనప్పటకి పరిష్కరించేందుకు ప్రభుత్వం, జిల్లా అధికారుల యంత్రాంగం పటిష్టంగా క్రమ బద్దంగా తప్పకుండా పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# వాహన తనిఖీలు చేపట్టిన మాదారం ఎస్ఐ సౌజన్య

*బెల్లంపల్లి, జనవరి 06(ప్రజాజ్యోతి )*

మంచిర్యాల జిల్లా : బెల్లంపల్లి నియోజకవర్గంలో తాండూర్ మండలం లోని రేపల్లెవాడ రోడ్డు వద్ద పోలీసులు వాహన తనిఖీ చేశారు మాదారం ఎస్సై సౌజన్య ఆధ్వర్యంలో వాహన తనిఖీలు చేసి సరైన ధ్రువీకరణ పత్రాలు లేని వాహనదారులకు జరిమానా విధించారు, ఈ సందర్భంగా ఎస్ఐ సౌజన్య మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడప రాదని ద్విచక వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని పరిమితికి మించి ఎక్కువమందిని ఆటోలో ఎక్కించరాదని వాహనదారులకు సూచించారు ,ఈ తనిఖీల్లో ఎస్సైతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.




# ఉపకార వేతనాల కొరకు దరఖాస్తుల స్వీకరణ

**– జిల్లా అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ లేబర్ ఎం.సురేందర్ కుమార్**

*నస్పూర్ జనవరి 7 (ప్రజాజ్యోతి ):*

తెలంగాణ కార్మిక సంక్షేమ మండలి క్రింద అమలవుతున్న సంక్షేమ పథకాలలో భాగంగా దుకాణములు, వాణిజ్య సంస్థలు, కర్మాగారములు, మోటారు రవాణా సంస్థలు, సహకార సంస్థలు, ధార్మిక, ఇతర ట్రస్టులలో పని చేస్తున్న కార్మికుల పిల్లలు, కార్మికులకు 2028–24 విద్యా సంవత్సరంలో ఉత్తీర్ణులైన వారి నుండి ఉపకార వేతనాల కొరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ లేబర్ ఎం.సురేందర్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. 10వ తరగతి, ఐ.టి.ఐ. అభ్యర్థులకు 1000 రూపాయలు, పాలిటెక్నిక్ అభ్యర్థులకు 1 వేయి 500 రూపాయలు, ఇంజనీరింగ్, మెడిసిన్, లా, బి.ఎస్.సి. (అగ్రికల్చర్ / నర్సింగ్ / వెటర్నరీ / హార్టికల్చర్), బి.సి.ఎ., ఎం.సి.ఎ., బి.ఫార్మసీ, ఎం.ఫార్మసీ, బి.బి.ఎ., ఎం.బి.ఎ., డిప్లొమా ఇన్ మెడికల్ లేబొరేటరీ టెక్నీషియన్, పి.జి.డిప్లొమా ఇన్ మెడికల్ లేబొరేటరీ టెక్నీషియన్ అభ్యర్థులకు 2 వేల రూపాయలు ఉపకార వేతనం అందించడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థుల మార్కుల శాతం ఆధారంగా ఎంపిక చేయడం జరుగుతుందని, ఎంపికైన లబ్దిదారుల ఖాతాలలో మేడే నాటికి ఉపకార వేతనాలు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. అర్హత గల అభ్యర్థులు ఫిబ్రవరి 15వ తేదీ లోగా కార్మిక శాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# మహిళల అండర్ 13 ఫుట్బాల్ ఛాంపియన్షిప్ పోటీల నిర్వహణ

*రామకృష్ణాపూర్, జనవరి 7(ప్రజాజ్యోతి ):*



రామకృష్ణాపూర్ పట్టణంలోని ఠాగూర్ స్టేడియంలో జనవరి 9 నుండి జనవరి 13 వరకు ఖోలే ఇండియా గేమ్స్ లో భాగంగా సౌత్ ఇండియా మహిళల అండర్ 13 ఫుట్బాల్ ఛాంపియన్షిప్ పోటీలు నిర్వహించబడతాయని జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ పిన్నింటి రఘునాథరెడ్డి పేర్కొన్నారు. మెగా ఈవెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ విచ్చేయుచున్నారని తెలిపారు. ఈ గేమ్స్ లో మొత్తం 15 మ్యాచులు నిర్వహించబడతాయని, ఆల్ ఇండియా ఫుట్బాల్ అసోసియేషన్ టెక్నికల్ టీం, అభ్యర్థులు పాల్గొనున్నారని అన్నారు. ఇందులో సుమారు 170 మంది ప్లేయర్స్ కోచ్లు, సపోర్టింగ్ టీం పాల్గొనే ఈవెంట్ కి మందమర్రి సింగరేణి యాజమాన్యంతో పాటు క్యాతనపల్లి మున్సిపాలిటీ పాలకవర్గం, గ్రౌండ్ మెయింటెనెన్స్, క్రీడాకారుల భాష మొదలగు సౌకర్యాలు ప్రభుత్వంతో పాటు దాతలు కల్పించనున్నారని చెప్పారు. స్టేడియంలో జరగబోయే ఈవెంట్స్ సన్నాహక పనులను క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ గాదె రాజు, ఏఈ అచ్యుత్, పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, గోపతి రాజయ్య, గాండ్ల సమ్మయ్య, వోడ్నాల శ్రీనివాస్, డిప్పు శ్రీనివాస్, బెల్లం శ్రీనివాస్, వెంకటరెడ్డి, బోనగిరి రవీందర్, కురుమ సురేందర్, రామకృష్ణలు పర్యవేక్షించారు.

## సైలెన్సర్లు మార్పు చేస్తే కఠిన చర్యలు

**కాగజ్ నగర్ టౌన్ సిఐ**

*కాగజ్ నగర్ టౌన్, జనవరి 7 (ప్రజా జ్యోతి ):*

ద్విచక్ర వాహనదారులు కంపెనీతో వచ్చిన సైలెన్సర్లను ఎలాంటి మార్పు చేసిన వాహనదారుడితో పాటు మార్పు చేసిన మెకానిక్ పై క్రిమినల్ చర్యలు తీసుకోబడుతాయని హెచ్చరించారు. పోలీసులు పెట్రోలింగ్ చేస్తున్నప్పుడు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాల కంపెనీ సైలెన్సర్ స్థానంలో అధిక శబ్దం బుల్లెట్ బండిని గుర్తించి ఇందులో భాగంగా అధిక శబ్ధం వచ్చే సైలెన్సర్ ని తొలగించి జరిమానా విధించారు. నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాల సైలెన్సర్లను మార్పు చేయడం చట్టరిత్యా నేరమని, శబ్ద కాలుష్య నియంత్రణతో పాటు ప్రజాఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని అధికంగా శబ్దం చేసే ద్విచక్రవాహనలపై ప్రత్యేక దృష్టి సారించి తనీఖీలు చేపట్టడం. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులకు తెలియజేయునది ఏమనగా ఎవరైన వాహనదారుడు సైలెన్సర్ మార్పు చేస్తే వారిపై పోలీసులు క్రిమినల్ చర్యలు తీసుకోబడుతాయని.. అలాగే మెకానిక్ లు కూడా ఎట్టి పరిస్థితిలో ద్విచక్రవాహనాలకు సైలెన్సర్ల మార్పుకు ప్రోత్సహించవద్దని, ఇక పైన సైలెన్సర్ల మార్పుకు సహకరించిన మెకానికులపై క్రిమినల్ చర్యలు తీసుకోబడుతాయని. సీఐ రాజేంద్రప్రసాద్ తెలియజేసారు.

